'సంపూర్ణత' సంవత్సరము 08.10.2014

## సంపూర్ణ సమర్పణత - 2

**1. స్వమానము –** నేను ఈశ్వరీయ సేవాధారిని, మహావీర్ హనుమంతుడిని.

- మహావీరుడైన హనుమంతుడు సంపూర్ణ సమర్పణకు గొప్ప ఉదాహరణ. హనుమంతుడు తన సర్వస్వాన్ని ప్రభు చరణాల వద్ద అర్పించి సదా ఆజ్ఞాకారిగా ఉండి వారి సేవను చేసాడు. ఆ మహావీరుడిని నేను కూడా.
- 'మహావీరుడి సమానంగా సంపూర్ణ సమర్పణ అవ్వడము అంటే తనువు, మనసు, ధనము, సంబంధము మరియు సమయము అన్నింటిలో అర్పణ అవ్వడము. మనసును కూడా సమర్పించినప్పుడు ఆ మనసును శ్రీమతము లేనిదే ఉపయోగించకూడదు. మనసు సమర్పితమై ఉంటే మిగతావన్నీ దానివైపే స్వతహాగా ఉంటాయి. వ్యర్థ సంకల్పాలు, వికల్పాలు సమర్పితమైపోతాయి.' **– బాప్‌దాదా**

**2. యోగాభ్యాసం –**

1. మహావీర్ హనుమంతుడు ఒక్క రాముడి స్మృతిలోనే ఉండేవాడు... రాముడి వర్ణన, రాముడి చింతన చేస్తూ ఉండేవాడు... నిత్యం రాముడి వెంట ఉండేవాడు... రాముడి ప్రతి ఆజ్ఞను తత్కాలంలోనే పాటించేవాడు... సదా నారాయణి నషాలో ఎగురుతూ ఎగిరిస్తూ ఉండేవాడు... నేను అటువంటి మహావీరుడిని... ఇలా లోతుల్లో ఆలోచించి చింతన చేసి రోజంతా ఈ స్వమానాన్ని 10సార్లు అభ్యాసం చెయ్యండి...
2. **లోపము లేక చెడును సమర్పించండి –** ప్రతిరోజూ బాబాకు మీలో ఉన్న ఏదో ఒక లోపము/చెడును అర్పించండి మరియు దృఢత్వంతో రోజంతా దాని నుండి ముక్తులై ఉండండి. ఈ విధంగా ఈ వారమంతా మీలోని 7 బలహీనతలను బాప్‌దాదాకు అర్పించి వాటినుండి సదాకాలం కోసం ముక్తులవ్వండి.
3. **భగవానువాచ –** 'సంపూర్ణ సమర్పణ అయిన వారి మనసులో బాప్‌దాదా గుణాలు, కర్తవ్యాలు మరియు సంబంధాల స్మృతి తప్ప ఇంకేదీ ఉండదు.' కనుక, ఈ వారం మనం నిరంతరం బాప్‌దాదా గుణాలను, కర్తవ్యాలను, సంబంధాలను చింతన చేద్దాము మరియు వాటిని మన చరిత్రలోకి, అనుభవంలోకి తెచ్చుకుందాము... ఒకసారి ప్రియమైన బాప్‌దాదాను మీ ఎదురుగా చూడండి... మరోసారి బాప్‌దాదాను మీతో ఉన్నట్లుగా అనుభవం చెయ్యండి... ఇంకోసారి వతనంలోకి వెళ్ళి వారిని రెప్ప వాల్చకుండా చూస్తూ ఉండిపోండి, వారితో వతనంలో షికారుకు వెళ్ళి వారితో ముచ్చటించండి...

**3. ధారణ - సంపూర్ణ సమర్పణత**

- సంపూర్ణ సమర్పణత అంటే – బాబాకు ఏది కావాలంటే అది నాతో చేయిస్తారు, నేను నిమిత్తుడను.
- సంపూర్ణ సమర్పణత అంటే – శరీర భానాన్ని విడిచి సంకల్ప సహితంగా అంతా విల్ చెయ్యడము.

**4. చింతన -**

- బాబాకు, బాబా శిక్షణలకు నేనెంత సంపూర్ణ సమర్పితమయ్యాను?
- ఏ విషయాలు/సంస్కారాలు/బలహీనతలు నా సంపూర్ణ సమర్పణత మార్గానికి ఆటంకాలుగా నిలుస్తున్నాయి?

**5. తపస్వీల కొరకు –** ప్రియమైన తపస్వీకులారా! జన్మజన్మాంతరాల నుండి మనం మన మతము లేక ఇతరుల మతంపై నడుస్తూ వచ్చాము. మనకు నచ్చినట్లుగా జీవించాము, ప్రతి పనీ చేసాము. పూర్తి కల్పంలో చేసేది కూడా ఇదే. కేవలం సంగమంలోనే భగవంతుడు చెప్పిన అనుసారంగా జీవించి, వారి శ్రీమతముపై నడుచుకుని జీవితాన్ని ధన్యంగా చేసుకునే అదృష్టం లభించింది. మన్‌మతము మరియు పరమతముపై నడిచి మనం క్రింద పడుతూనే వచ్చాము, అప్పుడు ఆ పరమ సద్గురువును సత్యపథంలోకి మనల్ని తీసుకువెళ్ళమని పిలిచాము. ఇప్పుడు వారు వచ్చి మనకు సత్యమైన మార్గాన్ని చూపిస్తున్నప్పుడు మనం సంపూర్ణ సమర్పణ భావంతో వారి ఆజ్ఞలపై నడుచుకోవడంలోనే వివేకము ఉంది. దీనితోటే మన నావ తీరానికి చేరుతుంది.